క్లుప్తంగా

బాలినేని, ఎస్పీని కలిసిన జంకె



బాలినేనిని సన్మానిస్తున్న జంకె

మార్కాపురం: మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎస్పీ మలికాగర్గ్‌ను వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి బుధవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డితో జిల్లాలో పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన అంశాలపై జంకె చర్చించినట్లు తెలిసింది. అనంతరం బాలినేనిని జంకె సన్మానించారు.

కలెక్టర్, ఎస్పీలను కలిసిన ఎమ్మెల్యే మద్దిశెట్టి



ఎస్పీ మలికాగర్గ్‌తో ఎమ్మెల్యే మద్దిశెట్టి, ప్రజాప్రతినిధులు

దర్శి టౌన్: కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ మలికాగర్గ్‌ను ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ బుధవారం ఒంగోలులో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని పలు సమస్యలపై, గ్రీన్‌ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోతున్న రైతుల నష్టపరిహారం పెంపుపై ఆయన కలెక్టర్‌తో చర్చించారు. తొలుత వైఎస్సార్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డితో కూడా ఎమ్మెల్యే భేటీ అయ్యారు. ఎమ్మెల్యేతో పాటు తాళ్లూరు, ముండ్లమూరు ఎంపీపీలు తాటికొండ శ్రీనివాసరావు, ఎస్ఎస్ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీలు మారం వెంకటరెడ్డి, రత్నరాజు, వైస్ ఎంపీపీ ఐ.వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యుటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ వి.వెంకటరెడ్డి, బిజ్జం సుబ్బారెడ్డి, అంబటి వెంకటేశ్వరరెడ్డి ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

తాళ్లూరు: స్థానిక అంబేడ్కర్ నగర్‌లో ఎంపీ వైవీ సుబ్బారెడ్డి నిధులతో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంట్ మరమ్మతులు చేయించాలని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్‌కు మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య విన్నవించారు. తాళ్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం ఆయన ఎమ్మెల్యేను కలిసి విన్నవించారు. తాళ్లూరులో నివసిస్తున్న ఎస్టీలకు శ్మశాన స్థలాన్ని కేటాయించాలని కోరారు.

రేపు కంభంలో జాబ్‌మేళా

మార్కాపురం: కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, డీఆర్‌డీఏ, సీడాప్ సంయుక్తంగా ఈ నెల 6వ తేదీన నిర్వహించే మెగా జాబ్ మేళాను గిద్దలూరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఉపయోగించుకోవాలని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు కోరారు. బుధవారం మార్కాపురంలోని తన నివాసంలో వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. వివరాలకు 86395 60207, 99888 53335 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఆభరణాలు బహూకరణ

గిద్దలూరు రూరల్: మండలంలోని కె.ఎస్.పల్లె సమీపం భీమలింగేశ్వరస్వామి ఆలయంలోని స్వామి వారికి బుధవారం వాసవీ క్లబ్ రీజనల్ చైర్మన్ మాగులూరి శ్రీకాంత్ వెండి ఆభరణాల కోసం నగదును ఆలయ కమిటీ నిర్వాహకులు నాగశంకరుడికి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌ను పలువురు సన్మానిస్తూ ప్రత్యేకంగా అభినందించారు. వాసవీ క్లబ్ వైస్ గవర్నర్ కందగంట్ల వెంకటరమణ, జోన్ చైర్మన్లు పుల్లయ్య, రాజేశ్వరి, యూత్ క్లబ్ ప్రెసిడెంట్ సూరె నాగేశ్వరరావు, వనిత క్లబ్ ప్రెసిడెంట్ శేగు పద్మావతి, మాజీ డిప్యూటీ డీఈఓ కాశీశ్వరరావు పాల్గొన్నారు.

జగనన్నది ప్రజా సంక్షేమ ప్రభుత్వం



గిద్దలూరు: పింఛన్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అన్నా



పొదిలి రూరల్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



దర్శి టౌన్: పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి

బేస్తవారిపేట: రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, అందుకే ఇది ప్రజా సంక్షేమ ప్రభుత్వమని ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. నూతనంగా మంజూరైన పింఛన్‌లు బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో పంపిణీ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారన్నారు. జగనన్న ప్రభుత్వానికి, చంద్రబాబు పాలనకు తేడా గమనించాలని కోరారు. టీడీపీ పాలన అంతా మోసపూరితంగా ఉండేదన్నారు. జగనన్న పాదయాత్ర సమయంలో 2018లో పింఛన్ పెంచుతామని చెప్పారని, 2019లో ఎన్నికలకు రెండు నెలల ముందు పింఛన్ రూ.2 వేలు చంద్రబాబు ఇచ్చాడన్నారు. రైతు రుణమాఫీ, బంగారు నగలు విడిపిస్తానన్నాడని, నిరుద్యోగ భృతి, డ్వాక్రా రుణమాఫీ వంటి 600 హామీలు చంద్రబాబు ఇచ్చాడని గుర్తు చేశారు. ఆయన ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. ప్రతిపక్షాలు చౌకబారు విమర్శలు చేస్తున్నాయని, బురదచల్లే కార్యక్రమాలు మానుకునేలా దేవుడు మంచి బుద్ధిని ప్రతిపక్ష నాయకులకు ఇవ్వాలని కోరారు. భవిష్యత్‌లో మన పిల్లలు ఉన్నత చదువులు చదువుకుని విద్యావంతులు కావడానికి, ఇప్పటిలాగే పార్టీలు, వర్గాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందటానికి జగనన్నకు అండగా ఉండాలని కోరారు. పార్టీలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా పింఛన్‌లు నేడు అందుకుంటున్నారా లేదా, మీరు టీడీపీకి ఓటు వేసిన పింఛన్ మంజూరైంది కదా అని లబ్ధిదారులను ఎమ్మెల్యే అన్నా అడిగారు. నిజమేనని లబ్ధిదారులు ఎమ్మెల్యేకు తెలిపారు. ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, మండల ఉపాధ్యక్షుడు డి.ఖాజామీయా, గుంటి స్వప్న, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పొదిలి రూరల్: వైఎస్సార్ పెన్షన్ కానుక ఎంతో మంది అభాగ్యులకు ఆసరాగ నిలుస్తూ.. లక్షలాది పేద కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతోందని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగిన వైఎస్సార్ పెన్షన్ పెంపు వారోత్సవాల కార్యక్రమంలో వివిధ రకాల సామాజిక పింఛన్లు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ కుల,మత,పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం లక్ష్యమన్నారు. వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు, చేనేత, కల్లుగీత కార్మికులకు ప్రతి నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ పంపిణీ చేసి సామాజిక భద్రత కల్పిస్తోందన్నారు. పొదిలి మండలంలో మొత్తం 246 నూతన పింఛన్లు మంజూరైనట్లు చెప్పారు. ఎంపీడీఓ పి.కృష్ణ, మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసఫ్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, నూర్జహాన్ బేగం, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ జి. శ్రీనివాసులు, ఏఎంసీ మాజీ చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సాయి రాజేశ్వరరావు, యక్కలి శేషగిరిరావు, కె.సుబ్బారావు, కొత్తపుల్లి బ్రహ్మారెడ్డి, ఉలవా గోపి, గూడూరి వినోద్, పులిగోర్ల శ్రీనివాసులు, గౌసియా బేగం, ముల్లా జాకీర్, గుంటూరి పిచ్చిరెడ్డి, పేరం కోదండరామిరెడ్డి, చేరెడ్డి సుబ్బారెడ్డి, అంబవరపు నారాయణ రెడ్డి, రెడ్డెబోయిన వెంకటేశ్వర్లు, గిరిబాబు, ఫిరోజ్, మాబాషా పాల్గొన్నారు.

మనసున్న మా రాజు సీఎం వైఎస్ జగన్

తాళ్లూరు: మనసున్న మా రాజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి..అని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. నూతనంగా మంజూరైన వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ కేవై కీర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ మూడు వేల వరకు పెంచుకుంటూ పోతున్నారని, నేడు రూ.2,750 పెన్షన్ ఇవ్వటం ప్రతి ఒక్కరికి ఆనందదాయకమన్నారు. మరో ఏడాదిలో మూడు వేలు వస్తుందన్నారు. రాష్ట్రంలో నాడు రూ.40 కోట్లు మాత్రమే అందిస్తున్న పెన్షన్‌లు నేడు రూ. 1789 కోట్లకు చేరిందన్నారు. రాబోవు కాలంలో సీఎం వైఎస్ జగన్‌కు ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపి మళ్లీ సీఎం చేయాలని కోరారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, తాళ్లూరు సర్పంచి మేకల చార్లెస్ సర్జన్‌లు మాట్లాడారు. అనంతరం 184 వైఎస్సార్ పెన్షన్ కానుకలు అందించారు. అనంతరం ఎమ్మెల్యేను, ఆయన సోదరుడు మద్దిశెట్టి రవీంద్రను వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. వైస్ ఎంపీపీ ఐ. వెంకటేశ్వరరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ కరిముల్లా, సర్పంచిలు టి.నాగలక్ష్మి, పోశం సుమలత, వలి, మందా శ్యామ్సన్, కోటేశ్వరమ్మ, సుబ్బారావు, సొసైటీ చైర్మన్ శనివారపు శ్రీనివాసరెడ్డి, దర్శి కౌన్సిలర్ వీసీ రెడ్డి, తహసీల్దార్ రామ్మోహన్‌రావు, ఈఓఆర్డీ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

ముండ్లమూరు: వైఎస్సార్ పెన్షన్ కానుక పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందని దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నూతనంగా మంజూరైన 238 మంది పింఛన్‌దారులకు పింఛన్ నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్‌లు దశల వారీగా పెంచుతున్నట్లు తెలిపారు. తొలుత ఎంపీపీ సుంకర సునీతా బ్రహ్మారెడ్డి దంపతులు గజమాలతో ఎమ్మెల్యేను సన్మానించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం నూతనంగా మంజూరైన లబ్ధిదాలరులకు పింఛన్ నగదు అందజేశారు. అనంతరం గ్రామాల వారీగా నాయకులు, ప్రజాప్రతినిధులతో సమస్యలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ సుంకర సునీతాబ్రహ్మారెడ్డి, జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, వైస్ ఎంపీపీ వేముల పద్మాజానకిరామయ్య, నాయకులు బిజ్జం సుబ్బారెడ్డి, అంబటి వెంకటేశ్వరరెడ్డి, గర్నెపూడి ప్రసన్నకుమార్, మేడికొండ శేషగిరిరావు, అన్నపురెడ్డి భిక్షాలురెడ్డి, జిల్లెలమూడి శివయ్య, సొసైటీ అధ్యక్షులు కుమ్మిత వెంకటరెడ్డి, సర్పంచ్‌లు జనమాల నాగేంద్రం పిచ్చయ్య, ఒగులూరి రామాంజి, చొప్పరపు వెంకటేశ్వర్లు, గీతాంజలి, వేముల పద్మావతి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తర్లుపాడు: తర్లుపాడులో నూతనంగా మంజూరైన పింఛన్‌లను ఎంపీపీ భూలక్ష్మి లబ్ధిదారులకు బుధవారం పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పెంచిన పింఛన్‌లతో వృద్ధుల్లో ఆనందం నెలకొందన్నారు. సర్పంచ్ వరాలు, ఎంపీటీసీ అంకమ్మ, సచివాలయ కన్వీనర్ రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

రథసప్తమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం టౌన్: మార్కాపురం శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రతిష్టాత్మకంగా ఈ నెల 28న రథసప్తమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి కమిటీ సభ్యులు, దేవదాయశాఖ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం స్వామి వారి ఆలయంలో కమిటీ సభ్యులతో రథసప్తమి వేడుకల నిర్వహణపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వామివారు ఉదయం నుంచి సప్త వాహనాలపై భక్తులకు దర్శనమిస్తారని, అనంతరం వెండి రథంలో ఊరేగింపు జరుగుతున్న దష్ట్యా వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారని, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. రాష్ట్రంలో తిరుమల తరహాలో మార్కాపురంలో లక్ష్మీచెన్నకేశవ స్వామివారికి సప్త వాహన సేవ, వెండి రథత్సోవం నిర్వహించటం అభినందనీయమన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, ఆలయ చైర్మన్ పెనుగొండ కేశవరావు, రథసప్త కమిటీ చైర్మన్ యక్కలి కాశీవిశ్వనాథం, సభ్యులు పాల్గొన్నారు.

అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన లూయిా

దర్శి టౌన్: అంధులకు ప్రత్యేక లిపిని కనుగొని వారి జీవితాల్లో వెలుగులు నింపిన లూయిా చిరస్మరణీయుడని వక్తలు అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో బుధవారం లూయిా బ్రెయిలీ 124వ జయంతి నిర్వహించారు. ది ప్రకాశం జిల్లా ఎస్సీ, ఎస్టీ మైనార్టీ హెల్త్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో దర్శి భవిత కేంద్రంలో దివ్యాంగులకు బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎం బాషా ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎంఈఓ రఘురామయ్య, ఎండీపీఓ కుసుమకుమారి, సంఘ సేవకుడు జీవీ రత్నం దివ్యాంగులు 40 మందికి దుస్తులు పంపిణీ చేశారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పేర్ల కమలాకర్ దివ్యాంగులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఐఈడీ ఉపాధ్యాయులు గోపాలుని సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, సంఘ అధ్యక్షుడు ఓబయ్య, దళిత సేన బాధ్యులు ప్రేమకుమార్, మార్క్ పాల్గొన్నారు.

లూయిా బ్రెయిలీకి నివాళి



పుల్లలచెరువు: లూయిాస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

పుల్లలచెరువు: స్థానిక భవిత కేంద్రంలో లూయిాస్ బ్రెయిలీ చిత్రపటానికి ఫిజియోథెరపిస్టు అంకారావు బుధవారం నివాళులర్పించారు. అంధ విద్యార్థులు తమ భావాలను సులువుగా వ్యక్తపరిచేందుకు, ఉన్నత చదువులు చదివేందుకు బ్రెయిలీ లిపిని రూపొందించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా దివ్యాంగుల ఉన్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్కాపురం టౌన్: ప్రపంచ అంధుల దినోత్సవాన్ని బుధవారం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతిరెడ్డి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులను ఆదుకునేందుకు అంతా సహకరించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హరిప్రసాద్, రెహమాన్, సురేంద్ర, వెంకట రమణ, ఇసాక్, ఆంజనేయులు, బోయపాటి రామయ్య పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అంబేడ్కర్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



డైరీ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అన్నా

కంభం: భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆశయాలు కొనసాగించాలని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. షెడ్యూల్డు కులాల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు కాటమాల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు, మార్కాపురం డీఎస్పీ కిశోర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అక్కడే ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నూతన సంవత్సర కేక్ కట్ చేసిన అనంతరం డైరీ, క్యాలెండర్లు ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే, అతిథులను సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సొసైటీ తెలంగాణ అధ్యక్షుడు సుదర్శనబాబు, సెక్రటరీ రవీందర్, జాతీయ సెక్రటరీ జనరల్ నరసింహారావు, ఉపాధ్యక్షుడు శంకర్, ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, జెడ్పీటీసీ కొత్తపల్లి జ్యోతి, కందులాపురం సర్పంచి బత్తుల తిరుపాలమ్మ (రజని), ఎంపీడీఓ నర్సయ్య, తహసీల్దార్ రవి, చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, సయ్యద్ జాకీర్ హుస్సేన్, కొత్తపల్లి శ్రీను పాల్గొన్నారు.

రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

● అధికారులకు ఎమ్మెల్యే మద్దిశెట్టి సూచన



తహసీల్దార్‌కు సూచనలిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి

తాళ్లూరు: రైతుల సమస్యలపై నిర్లక్ష్యం తగదని, తక్షణమే పరిష్కరించాలని తహసీల్దార్ రామ్మోహన్‌రావును ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ఆదేశించారు. ఎంపీపీ చాంబర్‌లో బుధవారం పలు శాఖల అధికారులతో స్థానిక సమస్యలపై ఆయన చర్చించారు. పలువురు రైతులు తమ భూసమస్యలు, కొలతలపై ఉన్న అభ్యంతరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సర్వేయర్ సక్రమంగా విధులకు రాక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే వద్ద ప్రస్తావించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటుతో భూముల నష్టపోతున్న రైతులకు ఇచ్చే నష్టపరిహారం పెంపు విషయమై న్యాయం చేయాలని కోరారు. తూర్పుగంగవరంలో ముస్లింల ఈద్గా వద్ద ఉన్న సమస్యను శాంతియుతంగా పరిష్కరించిన ఎమ్మెల్యేకు ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ లతీఫ్, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తాళ్లూరు మండల ఇన్‌చార్జి మద్దిశెట్టి రవీంద్ర, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ ఐ.వెంకటేశ్వరరెడ్డి, సర్పంచిలు మేకల చార్లెస్ సర్జన్, వలి, పీఎస్ శ్రీకాంత్‌రెడ్డి, దేవస్థాన కమిటీ చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సకాలంలో ప్రభుత్వ సేవలు

● డీఎల్‌డీఓ సాయికుమార్



గొల్లపల్లి సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న డీఎల్‌డీఓ సాయికుమార్

త్రిపురాంతకం: గ్రామ సచివాలయాల్లో ప్రజలకు ప్రభుత్వ సేవలను సకాలంలో అందించాలని డీఎల్‌డీఓ బీవీఎస్ సాయికుమార్ ఆదేశించారు. మండలంలోని గొల్లపల్లి సచివాలయంను డీఎల్‌డీఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. సర్వీసుల సంఖ్య పెంచాలన్నారు. ఈ క్రాప్‌పై రైతులకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలు తెలుసుకున్నారు. బరువు తక్కువగా ఉన్న, రక్తహీనతతో బాధపడుతున్న వారిపై దృష్టి సారించాలని సూచించారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల నమోదు వేగవంతం చేయాలని ఏఎన్ఎం, ఆశా సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీఓ మరియదాస్, ఈఓఆర్డీ మురళీమోహన్, సర్పంచ్ ఓబుల్‌రెడ్డి తిరుమలయ్య, ఎంపీటీసీ ఎనిబెర ఏసేబు, మాజీ సర్పంచ్‌లు ఒంటేరు రాజయ్య, గుమ్మ గురవయ్య ఉన్నారు.

సాంకేతిక విద్యతో ప్రయోజనాలు



ట్యాబ్‌లు అందజేస్తున్న ఎంపీపీ అమూల్య

కొమరోలు: సాంకేతిక విద్యతో విద్యార్థులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఎంపీపీ కామూరి అమూల్య అన్నారు. మండలంలోని బొడ్డువానిపల్లె ఎంపీయూపీ పాఠశాలలో బుధవారం ఆమె 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. ఎంపీపీ కామూరి అమూల్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యాశాఖలో ఎన్నో కొత్త పుంతలు తొక్కుతూ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. సూరవారిపల్లె సర్పంచ్ కాశమ్మ, ఎంపీటీసీ కామూరి శ్రీనివాసులరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధికారులు తీరు మార్చుకోవడం లేదు



మాట్లాడుతున్న ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి

బేస్తవారిపేట: ఎన్నిసార్లు చెప్పినా అధికారులు తీరు మార్చుకోవడం లేదని ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. గత సమావేశంలో మండల ఆహార సలహా సంఘ కమిటీ ఏర్పాటు చేయాలని చెప్పినా పట్టించుకోలేదని, ప్లాట్లు వేసుకున్న స్థలానికి రైతు భరోసా వస్తుందని, రేషన్ బియ్యం పంపిణీ చేసే వాహనదారులు కొన్నిచోట్ల అక్రమాలకు పాల్పడుతున్నారని చెప్పినా ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారని, సమావేశానికి తహసీల్దార్ రాకుండా డీటీ రావడం ఏంటని పలువురు సభ్యులు ప్రశ్నించారు. సమావేశంలో జెడ్పీటీసీ బీవీ రాజయ్య, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

● ఎమ్మెల్యే అన్నా రాంబాబు



ఉద్యోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా

బేస్తవారిపేట: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలు పరిష్కరించడంలో ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని ఏడు సచివాలయాల పరిధిలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలపై సమీక్షించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎమ్మెల్యేలను ప్రజల వద్దకు పంపినట్లు చెప్పారు. వెళ్లామా ? వచ్చామా? అన్నట్లు కాకుండా చిత్తశుద్ధితో ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని సిబ్బందిని కోరారు. ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, తహసీల్దార్ శాంతి, ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీనివాస నాయక్, విద్యుత్ శాఖ ఏడీఏ పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

చీమకుర్తి-3 బ్రాంచ్, ప్రకాశం జిల్లా,
ఫోన్ నెం. 08592-273699, E Mail :ubin0919276@unionbankofindia.bank

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్ 54 ఆఫ్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

డిమాండ్ నోటీసు

వీరి నుండి, తేది: 08-11-2022

శ్రీ ఆర్ హితేంద్ర, చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యాక్ట్ 54 ఆఫ్ 2002, చీమకుర్తి-3 బ్రాంచ్
దిగువ వారికి

ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు):

1) శ్రీ క్రిష్టిపాటి శ్రీనివాస రెడ్డి, తండ్రి : చిన్నపాపి రెడ్డి, డోర్ నెం. 16/85/2, పాటిమీదపాలెం గ్రామం, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా-523226.
2) శ్రీ గంగి రెడ్డి నాగి రెడ్డి, తండ్రి : వెంకట రెడ్డి, డోర్ నెం.3-1-1037ఎ, రాజపానగల్ రోడ్, ఒంగోలు-ప్రకాశం జిల్లా-523001. ప్రకాశం జిల్లా

అయ్యా,
మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి దిగువ ఋణం దిగువ వివరించిన ఆస్తుల తనఖాపై పొందియున్నారు.

క్ర.నెం.	సౌకర్యం / ఋణం	పరిధి	తేది.08-09-2022 నాటికి బకాయి
1	CMORT/560566000025001	రూ.6,40,000/-	రూ.3,13,247.09 పై

తనఖా పెట్టబడిన ఆస్తి వివరములు :
ప్రకాశం జిల్లా, చీమకుర్తి పంచాయితీ, పాటిమీదపాలెం గ్రామం, డోర్ నెం.16/84 సమీపాన, వార్డు నెం.16, సర్వే నెం.732/3 వద్ద 144.4 చ॥గ॥ల విస్తీర్ణం గల అర్బన్ నివాస స్థలం మరియు ఏదైనా నిర్మాణము చేసుకొనుట వీలుగా, అందుగల ఆస్తి యజమానులకు ఉన్న అన్ని ఈజుమెంటరీ హక్కులతో కూడిన యావత్తు ఆస్తి శ్రీ క్రిష్టిపాటి శ్రీనివాస రెడ్డి, తండ్రి: చిన్న పాపి రెడ్డి గారికి చెందినది.

హద్దులు: తూర్పు : 6 అ॥ల వెడల్పు బజారు, **దక్షిణం :** క్రిష్టిపాటి పెద్ద పాపి రెడ్డి గారి ఇల్లు, **పడమర :** అంబటి చిన్న పేరి రెడ్డి గారి స్థలం, **ఉత్తరం :** మున్సిపాలిటీ బజారు.

మీరు లోను అసలు/వాయిదా/మరియు వడ్డీ లేదా ఆ రెండూ కట్టని కారణంగా **తేది.13-05-2022న** ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం లోను అకౌంట్‌ను ఎన్.పి.ఎ.గా వర్గీకరించడమైనది కావున మీ అందరూ కలిసిగానీ, విడివిడిగా కానీ బకాయి మొత్తం **తేది.08.09.2022 నాటికి రూ.3,13,247.09 పై** (అక్షరాలా మూడు లక్షల పదమూడు వేల రెండు వందల నలభై ఏడు రూపాయల తొమ్మిది పైసలు మాత్రమే) అగ్రిమెంట్ ప్రకారం తదుపరి వడ్డీ చెల్లించుటకు బాధ్యులు.

పైనుదహరించిన మొత్తము మరియు అయిన తాజా వడ్డీ కలిపి ఈ నోటీసు అందిన తేది నుండి 60 దినముల లోపల చెల్లించవలసినదిగా కోరటమైనది. లేనిచో బ్యాంకు వారు తమకు తాకట్టు / తనఖా పెట్టిన పైన ఉదహరించన ఆస్తుల విషయంలో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 54 /2002 ప్రకారం కోర్టువారి ప్రమేయం లేకుండా క్రింద ఉదహరించిన వానిలో ఒకటిగా గాని అంతకుమించి గాని చర్యలు తీసుకొని బ్యాంకువారికి రావలసిన పైకమును తిరిగిపొందుదురు.

1. ఋణగ్రహీత తనఖా ఉంచిన ఆస్తులను స్వాధీనం చేసుకుని వాటిని లీజు ద్వారా గాని అమ్మటం ద్వారా గానీ, అసైన్‌మెంట్ ద్వారా గాని బదిలీ చేసి బకాయి పైకము పొందుటకు.
2. పైకము తిరిగి పొందుటకు, తనఖా ఉంచిన ఆస్తి మేనేజ్‌మెంట్‌ను స్వాధీనం చేసుకొనటం మరియు ఆస్తులను లీజుకు ఇచ్చుట గాని అమ్ముట ద్వారా గాని, అసైన్‌మెంట్ ద్వారా గాని బదిలీ చేసి బకాయి పైకము పొందుటకు.
3. బ్యాంకు వారు స్వాధీనం చేసుకొనిన స్థిరాస్తుల అజమాయిషీని నిర్వహించుటకు ఒక వ్యక్తిని (ఇక నుండి మేనేజర్ అని పేర్కొనబడును) నియమించుటకు.
4. ఏదైనా తనఖా ఆస్తులను ఋణగ్రహీత నుండి ఏవ్యక్తి అయినా స్వీకరించినచో మరియు ఋణగ్రహీతకు ఏమైనా సొమ్ము బకాయి ఉన్నా, బకాయి అయిననూ వ్రాతపూర్వక నోటీసుకు హాజరై సదరు తనఖా ఋణమును చెల్లించుటకు కావలసిన మొత్తమును సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలెను.

ఈ నోటీసు అందిన తేది నుండి ఇందులో సుదహరించిన తనఖా ఆస్తులను బ్యాంకు వారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేనిదే అమ్మటం గాని, లీజుకివ్వడం గాని మరే ఇతర విధంగా బదిలీ చేయకూడదని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

పై విధముగా చర్యలు గైకొనుటకు బ్యాంకు వారికి అగు వివిధములైన ఖర్చులు, స్థిరాస్తుల విక్రయము పైవచ్చు రాబడి నుండి ఖర్చుచేయబడును. ఒక వేళ బ్యాంకుకు రావలసిన ఋణము + వడ్డీ + ఖర్చులకు స్థిరాస్తి విక్రయమునకు వచ్చిన పైకము సరిపోనిచో, మిగిలిన పైకము రాబట్టుకొనుటకు సర్ఫేసి యాక్ట్ 54 ఆఫ్ 2002 లేదా తగిన ఇతర చట్టం ఉపయోగించి చట్టబద్ధంగా మీ అందరి నుండి సంయుక్తంగా గాని విడివిడిగా గాని రాబట్టుకొనబడును.

మీరు గమనించవలసినది ఏమనగా, పైన తెలిపిన కాలపరిమితిలోగా బ్యాంకుకు చెల్లించవలసిన బకాయిలు మొత్తం మరియు తిరిగి చెల్లించే నాటి వరకు అయిన వడ్డీ, ఖర్చులు చార్జీలు అన్ని వ్యయములతో సహా చెల్లించవలెను. బహిరంగ వేలం లేదా కొటేషన్ల ఆహ్వానం లేదా పబ్లిక్ లేదా ప్రైవేట్ ట్రీటి ద్వారా సెక్యూర్డు ఆస్తులను లీజు అసైన్‌మెంట్ అమ్మకం ద్వారా బదిలీ చేయుటకు టెండర్లు ఆహ్వానంనకు నోటీసు ప్రచురణ తేది వరకు మాత్రమే మీకు సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తులను విడిపించుకొనుటకు హక్కు కలదు.

ఈ నోటీసు ఏవిధమైన పక్షపాతం లేకుండా బ్యాంకు వారికి గల అధికార పరిధికి లోబడి ఇవ్వబడినది.

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చీమకుర్తి-3 బ్రాంచ్